
ONE PERSON CAN MAKE DIFFERENCE
B.K. YADAV FOUNDATION

# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

శుక్రవారం,
ఆగస్టు 15, 2025

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## కృష్ణా ఎగువన వరద తగ్గుముఖం

శ్రీశైలంలో 3 గేట్లు, సాగర్‌లో 26 గేట్ల ద్వారా నీటి విడుదల

అలుగుపోస్తున్న డిండి ప్రాజెక్టు



## కానిస్టేబుల్ నాయక్‌కు శౌర్య పతకం

మ్యాతరి సిద్ధయ్య, నిడమానూరి హుస్సేన్‌లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పోలీస్ పతకాలు

మొత్తం 21 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి పతకాలు

79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రకటించిన కేంద్రం

## నిందితుడికి ఉరిశిక్ష

బాలికపై హత్యాచారం కేసులో నల్గొండ కోర్టు

సంచలన తీర్పు రూ.లక్ష10వేల జరిమానా

బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం

2013 ఏప్రిల్ ఘటనపై

12ఏళ్ల తరువాత న్యాయం



ఉగ్రవాదంపై పోరాట చరిత్రలో

## ఆపరేషన్ సిందూర్‌కు శాశ్వత అధ్యాయం

న్యూఢిల్లీ: జమ్మూకశ్మీర్‌లోని పహల్గాం టెర్రరిస్ట్ దాడికి భారతదేశం చూపిన నిర్ణయాత్మక ప్రతిస్పందనను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము గురువారం ఘనంగా కొనియాడారు. ఆపరేషన్ సిందూర్ విజయం భారతదేశం రక్షణరంగంలో సాధిస్తున్న స్వావలంబనను ప్రతిబింబించిందని రాష్ట్రపతి అన్నారు. భారతదేశం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా దేశప్రజల నుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. పహల్గాంలో విహారయాత్రకు వచ్చిన అమాయక టూరిస్ట్‌లను, టెర్రరిస్ట్‌లు దారుణంగా, అమానుషంగా చంపడాన్ని రాష్ట్రపతి ఖండించారు. సరిహద్దుల వెంబడి

(మిగతా 2వ పేజీలో)





తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను

## బహిర్గతం చేయండి: సుప్రీం

న్యూఢిల్లీ: బిహార్ అసెంబ్లీ ఎన్నికలకు రెండు నెలల ముందు ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపై మరోసారి సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం ఏదైతే ఓటర్లను తొలగించామని చెప్పిందో.. ఆ 65లక్షలకు పైగా ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో అప్‌లోడ్ చేయాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే సమయంలో వారిని ఎందుకు తొలగించారో పేర్కొంటూ వివరణతో కూడిన ఆ లిస్టును పబ్లిక్‌లోకి తీసుకురావాలని పేర్కొంది ధర్మాసనం. ఈ అంశానికి సంబంధించి గురువారం(ఆగస్టు 14వ తేదీ) విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. 22 లక్షల మందిని చనిపోయారన్న కారణంతో

(మిగతా 2వ పేజీలో)

## నేటి నుంచే వార్షిక ఫాస్టాగ్

ఎన్‌హెచ్‌ఏఐ నిర్వహించే జాతీయ రహదారులపై మాత్రమే

రూ.3 వేలతో రీచార్జ్‌తో ఏడాది ప్రయాణం లేదా 200 ట్రిప్పులు

నాన్ కమర్షియల్ వాహనాలకు మాత్రమే ఈ విధానం అమలు



నల్లగొండ: ఎక్కువసార్లు ప్రయాణించే వాహనదారులకు ఉపయోగపడేలా జాతీయ రహదారుల అభివృద్ధి సంస్థ (ఎన్‌హెచ్‌ఏఐ) వార్షిక ఫాస్టాగ్ విధానాన్ని నేటి నుంచి (15వ తేదీ) నుంచి అమల్లోకి తీసుకురానుంది. జాతీయ రహదారులపై ప్రయాణించే నాన్ కమర్షియల్ వాహనాలకు ఇది అమలు కానుంది. వాహనదారులు ఫాస్టాగ్‌లో డబ్బులు అయిపోయిన ప్రతిసారి రీచార్జ్

(మిగతా 2వ పేజీలో)



## మూసీపై బ్రిడ్జీల నిర్మాణంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్: మూసీ నదిపై వంతెనలు నిర్మించాలనే హైదరాబాద్ ప్రజల చిరకాల కోరిక కాంగ్రెస్ పాలనలో సాకారం కావట్లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. మూసీపై బ్రిడ్జీల నిర్మాణంలో కాంగ్రెస్ ప్రభుత్వం చూపుతున్న అలసత్వాన్ని గురువారం ఆయన ఒక ప్రకటనలో ఎండగట్టారు. 'మూసీ నదిపై రాకపోకలను సులభతరం చేసేందుకు బీఆర్ఎస్ ప్రభుత్వం 2022లో రూ.545 కోట్లతో 15 వంతెనలు మంజూరు చేసి పనులు ప్రారంభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక వాటి నిర్మాణ పనులు

(మిగతా 2వ పేజీలో)

# కశ్మీర్‌లోని కిష్తవాడ్‌లో గంటపాటు క్లౌడ్‌బరస్ట్

46మంది మృతి.. 220 మంది గల్లంతు.. చోసితీ గ్రామాన్ని ముంచెత్తిన భారీ వరద

విరిగిపడిన కొండచరియలు.. ధ్వంసమైన ఇళ్లు, దుకాణాలు.. బాధితుల్లో మచైల్ మాత భక్తులు, ప్రజలు

167 మందిని రక్షించిన సహాయక బృందాలు.. ఎటు చూసినా హృదయవిదారక దృశ్యాలు..

బురద, రాళ్ల కింద ఛిద్రమైన స్థితిలో మృతదేహాలు.. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందన్న అధికారులు

క్లౌడ్ బరస్ట్‌పై రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ దిగ్భ్రాంతి .. పునరావాస చర్యలు వేగవంతం చేయాలన్న మోదీ

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాలు బీభత్సం సృష్టించాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా గురువారం చోసితీ గ్రామాన్ని భారీ వరద ముంచెత్తింది. ఈ ఘటనలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ జవాన్లు సహా ఏకంగా 46 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 220 మంది గల్లంతయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం కనిపిస్తోంది. చాలా ఇళ్లు నేలమట్టమయ్యాయి. శిథిలాల కింద చిక్కుకున్న 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. వారిలో 38 మంది పరిస్థితి అత్యంత విషమంగా ఉన్నట్లు అధికారులు

(మిగతా 2వ పేజీలో)





## మరో 24 గంటలు అప్రమత్తం

వరద సహాయక చర్యలకు జిల్లాకు రూ.కోటి

ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు

అధికారులు, సిబ్బంది సెలవులను రద్దు చేయండి

కలెక్టర్లు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్‌లో పొంగులేటి

హైదరాబాద్: రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు మరో 24 గంటల వరకు మరింత అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఏవిధమైన ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. గడిచిన మూడు రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో ఊహించిన దానికంటే ఎక్కువ వర్షాలు కురిశాయని, దానిని దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు

(మిగతా 2వ పేజీలో)

# కశ్మీర్‌లోని కిష్తవాడ్‌లో గంటపాటు క్లౌడ్‌బరస్ట్

వెల్లడించారు. మచైల్ మాత ఆలయానికి వెళ్లే దారిలో వాహనాలపై ప్రయాణించగలిగే చిట్టచివరి గ్రామం చోసితీ. జిల్లా కేంద్రానికి 90 కిలోమీటర్ల దూరంలో మారుమూల ప్రాంతంలో కొండల మధ్య ఉన్న ఈ గ్రామంపై గురువారం మధ్యాహ్నం 12 గంటలకు క్లౌడ్‌బరస్ట్ విరుచుకుపడింది. సరిగ్గా గంటపాటు భారీ వర్షం కురిసింది. ఒక్కసారిగా వరద ముంచెత్తింది. వరద దూసుకొచ్చిన సమయంలో గ్రామంలో 1,200 మంది ఉన్నట్లు తెలిసింది. మచైల్ మాత యాత్ర కోసం అప్పటికే చోసితీ గ్రామానికి చేరుకున్న భక్తులు భయకంపితులయ్యారు. సామూహిక వంటశాల(లంగర్)లో పెద్ద సంఖ్యలో భక్తులు ఉన్నారు. వంటశాలలోకి వరద నీరు చేరింది. పలు ఇళ్లు, దుకాణాలు, సెక్యూరిటీ ఔట్‌పోస్టు పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయి. వీధులన్నీ బురద, బండరాళ్లతో నిండిపోయాయి. కొన్ని ఇళ్లు పేకమేడల్లా కూలిపోయాయి. వాహనాలు కొట్టుకుపోయాయి. వర్షం, వరద ధాటికి ఇప్పటిదాకా 46 మంది మృతి చెందినట్లు గుర్తించారు.



**మృతదేహాలు ఛిద్రం**

చోసితీలో హృదయ విదారక దృశ్యాలు కనిపించాయి. బురద, రాళ్ల కింద చిక్కుకున్న మృతదేహాలు ముక్కలయ్యాయి. శరీరం లోపలి అవయవాలు బయటకు వచ్చాయి. ఎటుచూసినా రక్తపు మరకలే. మృతదేహాల ఊపిరితిత్తుల్లోకి కూడా బురద చేరింది. పక్కటెముకలు విరిగిపోయాయి. రాళ్ల తాకిడికి మృతదేహాలు ఛిద్రమయ్యాయి. గుర్తుపట్టలేని విధంగా మారిపోయాయి. బురదను తొలగిస్తున్నకొద్దీ మృతదేహాలు బయటపడుతున్నాయి. ఇక క్షతగాత్రులు షాక్ నుంచి ఇంకా కోలుకోలేదు. అంతా క్షణాల్లో జరిగిపోయిందని అంటున్నారు. అసలేం జరిగిందో చెప్పలేకపోయారు. గల్లంతైన తమవారి కోసం గ్రామస్తులు, భక్తులు వెతుకున్నారు. వారి రోదనలతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. జమ్మూకశ్మీర్‌లో కిష్తవాడ్‌తోపాటు రాజౌరీ, ఉదంపూర్, పూంచ్, కథువా తదితర ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తావి, చినాబ్, ఉజ్, సురాన్ తదితర నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

**సహాయక చర్యలు వేగవంతం చేయాలి: మోదీ**

కిష్తవాడ్ జిల్లాలో ఆకస్మిక వర్షాల్లో 40 మందికిపైగా భక్తులు, ప్రజలు మృతిచెందడం పట్ల రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. బాధిత కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. పరిస్థితిని ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు ప్రధానమంత్రి పేర్కొన్నారు. సహాయక, పునరావాస చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. క్షతగాత్రులకు అవసరమైన సాయం అందిస్తామని ప్రకటించారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లాతో ఫోన్‌లో మాట్లాడారు. చోసితీ గ్రామంలో సహాయక చర్యలపై ఆరా తీశారు. బాధితులను ఆదుకోవాలని సూచించారు. క్లౌడ్ బరస్ట్ గురించి తెలిసిన వెంటనే కిష్తవాడ్ డిప్యూటీ కమిషనర్ పంకజ్ వర్మతోపాటు సీనియర్ అధికారులు చోసితీకి చేరుకున్నారు. సహాయక చర్యలు ప్రారంభించారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్ సిబ్బందితోపాటు స్థానిక పోలీసులు, సైనికులు, స్వచ్ఛంద సేవకులు రంగంలోకి దిగారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించారు. ఇదిలా ఉండగా, వరదల నేపథ్యంలో మచైల్ యాత్రను అధికారులు రద్దు చేశారు. ప్రజలు, యాత్రికుల సహాయార్థం కంట్రోల్ రూమ్, హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశారు. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీ జిల్లాలో తొమ్మిది రోజుల క్రితమే క్లౌడ్ బరస్ట్ సంభవించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో ఒకరు మరణించగా, గల్లంతైన 68 మంది ఆచూకీ ఇప్పటికీ లభించలేదు.

**విశిష్టమైన యాత్ర**

మచైల్ మాత యాత్ర జూలై 25న ప్రారంభమైంది. సెప్టెంబర్ 5న ముగియనుంది. చోసితీ నుంచి 8.5 కిలోమీటర్ల దూరంలో సముద్ర మట్టానికి 9,500 అడుగుల ఎత్తులో మచైల్ మాత ఆలయం ఉంది. ఈ గ్రామం నుంచే యాత్ర ప్రారంభమవుతుంది. యాత్రికులు తొలుత ఇక్కడికి వాహనాల్లో చేరుకుంటారు. తర్వాత కాలినడకన దుర్గా మాత ఆలయానికి వెళ్తారు. ప్రతిఏటా జరిగే ఈ యాత్రలో వేలాది మంది పాల్గొంటారు. పొరుగు రాష్ట్రాల నుంచి సైతం భక్తులు తరలివస్తారు. ఇది చాలా విశిష్టమైన యాత్రగా పేరుగాంచింది. యాత్ర కోసం చోసితీని బేస్‌క్యాంప్‌గా ఉపయోగిస్తుంటారు.

# కానిస్టేబుల్ నాయక్‌కు శౌర్య పతకం



న్యూఢిల్లీ: తెలంగాణకు చెందిన కానిస్టేబుల్ కాట్రవత్ రాజు నాయక్ శౌర్య పతకానికి ఎంపికయ్యారు. ఏఎస్ఐ మ్యాతరి సిద్ధయ్య, కానిస్టేబుల్ నిడమానూరి హుస్సేన్‌లకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు లభించాయి. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం పోలీసు, అగ్నిమాపక, హోంగార్డు, సివిల్ డిఫెన్స్, కరెక్షనల్ సర్వీసెస్‌కు చెందిన మొత్తం 1,090 మంది అధికారులకు శౌర్య, సేవా పోలీస్ పతకాలను ప్రకటించింది. కేంద్ర హోంశాఖ గురువారం ఈ మేరకు జాబితాను విడుదల చేసింది.

**మరో 18 మందికి పతకాలు**

దేశవ్యాప్తంగా 226 మందికి శౌర్య పతకాలు (జీఎం), 89 మందికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు (పీఎస్ఎం), 635 మందికి ప్రతిభాపూర్వక సేవా పతకాలు (ఎంఎస్ఎం) ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి చెందిన ఒకరికి శౌర్య పతకం, ఇద్దరికి రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు రాగా.. 11 మంది పోలీసులకు, నలుగురు అగ్నిమాపక శాఖ అధికారులకు, ఇద్దరు హోంగార్డులకు, కరెక్షనల్ సర్వీసెస్ కింద ఒకరికి ప్రతిభాపూర్వక సేవా పతకాలు లభించాయి. ప్రాణాలు, ఆస్తులను కాపాడటంలో, నేరాలను నిరోధించడంలో లేదా నేరస్తులను అరెస్టు చేయడానికి విధి నిర్వహణలో ప్రదర్శించిన శౌర్యం, తెగువ ఆధారంగా రాష్ట్రపతి శౌర్య పతకం (పీఎంజీ), శౌర్య పతకాలను కేంద్రం అందజేస్తోంది. విధి నిర్వహణలో అందించిన విశిష్ట సేవకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకం, విలువైన సేవకు ప్రతిభాపూర్వక సేవా పతకం (ఎంఎస్ఎం) ఇస్తున్నారు.

**ఉత్తమ ప్రతిభకు 'ఉన్నత' పతకం**

సిద్ధయ్య సేవలను గుర్తించిన కేంద్రం

సంగారెడ్డి జోన్: సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల పరిధిలోని సింగింతం గ్రామానికి చెందిన మ్యాతరి సిద్ధయ్య రాష్ట్రపతి విశిష్ట సేవా పతకానికి ఎంపికయ్యారు. సిద్ధయ్య 1990లో పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. తొలుత కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో విధుల్లో చేరారు. ఆ తర్వాత వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వర్తించారు. సీఐడీ సంగారెడ్డి రీజనల్ ఆఫీస్‌లో ఏఎస్ఐగా విధులు నిర్వహించి వివిధ కేసుల సత్వర పరిష్కారంలో ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం విశిష్ట సేవా పతకానికి ఎంపిక చేసింది. సిద్ధయ్య గతంలో ఇండియన్ పోలీస్ మెడల్ పతకాన్ని పొందారు. ఇటీవల పదోన్నతి పొంది పటాన్‌చెరులో ట్రాఫిక్ విభాగంలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్నారు. అవార్డుకు ఎంపిక కావటంతో సిద్ధయ్యతో పాటు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

**రక్తమోడుతున్నా ఉడుం పట్టు పట్టి..**

**కరడుగట్టిన దోపిడీ దొంగను పట్టుకున్న రాజు నాయక్**

హైదరాబాద్ (గచ్చిబౌలి): భార్యాభర్తలను హత్య చేసి దోపిడీకి పాల్పడి పరారైన కరడుగట్టిన నేరస్తుడిని పట్టుకోవడంలో అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన కానిస్టేబుల్ కట్రావత్ రాజు నాయక్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకమైన శౌర్య పతకం ప్రకటించింది. 2023 జనవరి 5న నార్సింగి పీఎస్ పరిధిలోని ఓఆర్ఆర్ సర్వీస్ రోడ్డులో పాత నేరస్తుడు కరణ్‌సింగ్, మరో వ్యక్తితో కలిసి.. భార్యాభర్తలను హత్య చేశాడు. మరో వ్యక్తి వద్ద రూ.15 వేలు లాక్కుని ఇద్దరూ ఉడాయించారు. మాదాపూర్ ఎస్ఓటీలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు మరో కానిస్టేబుల్‌తో కలి సి కరణ్ సింగ్‌ను పట్టుకునే పనిలో నిమగ్నమయ్యా రు. మరుసటి రోజు జగద్గిరిగుట్ట పీఎస్ పరిధిలో ఉన్న ట్లు కనుగొని అక్కడికి వెళ్లారు. బైక్‌పై కూర్చుని ఫోన్ మాట్లాడుతున్న కరణ్‌సింగ్‌ను రాజు నాయక్ పట్టుకున్నారు. కరణ్‌సింగ్ తన వద్ద ఉన్న కత్తితో రాజు ఛాతీ, తలపై దాడికి పాల్పడ్డాడు. శరీరమంతా రక్తసిక్తమైనా కరణ్‌సింగ్‌ను రాజు వదలకుండా పట్టుకున్నారు.

## తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయండి: సుప్రీం

తొలగించడాన్ని సైతం? ప్రశ్నించింది. బూత్ లెవెల్ స్థాయిలో దీనిని ఎందుకు బహిర్గతం చేయలేదని నిలదీసింది. పౌరుల హక్కు రాజకీయ పార్టీలపై ఆధారపడటం మాకు ఇష్టం లేదు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. 'భారత ఎన్నికల కమిషన్ వాదనలను మేము పూర్తిగా విన్నాం. విచారణ సమయంలో, ఈ క్రింది దశలను అంగీకరించారు. 2025 జాబితాలో పేర్లు కనిపించినప్పటికీ, తాజాగా జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల జాబితాను జిల్లా స్థాయి వెబ్‌సైట్‌లలో ప్రదర్శించాలి' అని సుప్రీంకోర్టు తన ఉత్తర్వులో పేర్కొంది. కాగా, బీహార్లో ఎన్నికల సంఘం హడావుడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణను ప్రతిపక్షాలు తప్పుబడుతున్నాయి. మరోవైపు ఈ జాబితా సవరణలోని లోపాలు ప్రతీ రోజూ బయటపెడుతూనే ఉన్నాయి. వీటిపై సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయ. మరొకవైపు ఈసీ తన నిర్ణయాన్ని సమర్ధించుకుంటూ, అనర్హులైన ఓటర్లను తొలగిస్తూ, ఓటర్ల జాబితాను శుద్ధి చేసేందుకే ఈ ప్రక్రియ చేపట్టినట్లు వివరణ ఇస్తూ వస్తోంది.. అయితే ప్రతిపక్షాలు ఈ ఓటర్లు జాబితా సవరణ ప్రక్రియపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నాయి. ఇంతలో లోక్ సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ మహారాష్ట్ర, కర్నాటకలలో ఓటర్ల జాబితాలో ఓట్ల చోరీని ఆధారాలతో సహా బయటపెట్టడంతో పాటు బీహార్ లో చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణపైనా పలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## నేటి నుంచే వార్షిక ఫాస్టాగ్

చేసుకోవాల్సిన అవసరం లేకుండా ఒకేసారి రూ.3 వేలు చెల్లించి వార్షిక ఫాస్టాగ్ రీచార్జ్ చేసుకుంటే 200 ట్రిప్పులు లేదంటే ఏడాది గడువుతో (ఏది ముందు అయితే అది) ఈ పాస్ వర్తిస్తుంది. వాహనదారులు కొత్తగా ఫాస్టాగ్ కొనాల్సిన అవసరం లేకుండా ప్రస్తుతం వాహనంపై అతికించిన ఫాస్టాగ్‌కే ఆ మొత్తాన్ని రీచార్జ్ చేసుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం రాజ్‌మార్గ్ యాత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. రాష్ట్రంలోని 24 జాతీయ రహదారులపై ఉన్న దాదాపు 50 టోల్ ప్లాజాల వద్ద ఈ వార్షిక ఫాస్టాగ్ అమలు కానుంది. వాణిజ్య వాహనాలకు, ట్యాక్సీలకు ఇది వర్తించదు. వార్షిక ఫాస్టాగ్ అమల్లోకి వచ్చినా దానికోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాల్సిన అవసరం లేదని టోల్‌ప్లాజా నిర్వాహకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఉన్న ఫాస్టాగ్ లైన్లలోనే వార్షిక ఫాస్టాగ్ పాస్ కలిగిన వాహనాలు కూడా వెళ్లిపోవచ్చని తెలిపారు. వార్షిక ఫాస్టాగ్ పాసును వాహనదారులు తమ వాహన నంబర్, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లో రీచార్జ్ చేసుకోవచ్చు. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. డబ్బు వాపస్ చేయడం ఉండదు. పాస్ గడువు తీరిన తర్వాత మళ్లీ రీచార్జ్ చేసుకోవాలి. వార్షిక ఫాస్టాగ్ ఎన్‌హెచ్ఏఐ శాఖ నిర్వహించే జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలో మాత్రమే పనిచేస్తుంది. రాష్ట్ర రహదారులు, ఔటర్ రింగ్ రోడ్లు, మున్సిపాలిటీలు నిర్వహించే రోడ్లలో పనిచేయదు. ఈ వార్షిక ఫాస్టాగ్ తప్పనిసరి కాదని, వాహనదారుల ఇష్టమని అధికారులు తెలిపారు.

## ఓట్ల చోరీపై ఇక ప్రత్యక్ష యుద్ధం: రాహుల్

న్యూఢిల్లీ: దేశంలో ఓట్ల చోరీపై తమ ఆందోళన అనేది కేవలం రాజకీయ అంశం కాదని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తే ల్చిచెప్పారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, 'ఒక్కరికి ఒక ఓటు'అనే విధానాన్ని కాపాడుకొనేందుకు జరుగుతున్న నిర్ణయాత్మక పోరాటం అని స్పష్టంచేశారు. 'ఓటర్ అధికార్ యాత్ర'ద్వారా ఓట్ల చోరీపై బిహార్ గడ్డపైనుంచే ప్రత్యక్ష యుద్ధం ప్రారంభిస్తున్నామని ప్రకటించారు. ఈ మేరకు రాహుల్ గురువారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. దేశవ్యాప్తంగా స్వేచ్ఛమైన, స్పష్టమైన ఓటర్ల జాబితా కోసం తమ పార్టీ పోరాడుతోందని ఉద్ఘాటించారు. ఈ నెల 17వ తేదీ నుంచి ఓటర్ అధికార్ యాత్ర ప్రారంభమవుతుందని, యువత, కార్మికులు, రైతులు సహా అన్ని వర్గాల ప్రజలు ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. ఇదొ క ప్రజా ఉద్యమం అని పేర్కొన్నారు. ఓట్ల దొంగల ను ఎన్నికల్లో ఓడించాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల చోరు లు ఓడిపోతేనే ప్రజలకు, రాజ్యాంగానికి విజయం లభిస్తుందన్నారు. ఓటర్ అధికార్ యాత్రకు సంబంధించిన ఓ వీడియోను రాహుల్ గాంధీ సోషల్ మీడియాను షేర్ చేశారు.



## మూసీపై బ్రిడ్జీల నిర్మాణంలో కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యం

ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్టున్నాయి' అని పేర్కొన్నారు. 'సింగూరు డ్యామ్‌కు డేంజర్ బెల్స్ మోగుతున్నాయని ఎన్‌డీఎస్ఏ చేసిన హెచ్చరికను పెడచెవిన పెట్టి ప్రాజెక్టు భవితవ్యాన్ని ప్రశ్నార్థకం చేస్తారా' అని కేటీఆర్ ప్రశ్నించారు. కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం ఆహ్వానం సింగపూర్‌లోని తెలుగు సాంస్కృతిక సంస్థ 'సింగపూర్ తెలుగు సమాజం'.. ఈ నెల 31న జరిగే తమ సంస్థ స్వర్ణోత్సవ వేడుకలకు రావాల్సిందిగా కేటీఆర్‌ను ఆహ్వానించింది. ఈ మేరకు కేటీఆర్‌కు సింగపూర్ తెలుగు సమాజం అధ్యక్షుడు బొమ్మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి లేఖ రాశారు.

## మరో 24 గంటలు అప్రమత్తం

తీసుకోవాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సూచనల మేరకు వర్షాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్పీలతో మంత్రి శ్రీనివాస్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. గడిచిన 24 గంటల్లో 10 సెంటీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదైన భద్రాద్రి కొత్తగూడెం, మంచిర్యాల, భూపాలపల్లి, ములుగు, ఆసిఫాబాద్, పెద్దపల్లి, కరీంనగర్ తదితర జిల్లాల్లో పరిస్థితులపై కలెక్టర్లను అడిగి తెలుసుకున్నారు. రాబోయే 24 గంటల్లో రెడ్ అలర్ట్ జోన్‌లో ఉన్న మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లను అప్రమత్తం చేశారు. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేశామని, అవసరమైతే మరిన్ని నిధులు ఇస్తామని తెలిపారు. సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు ఉమ్మడి పది జిల్లాలకు సీనియర్ అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించినట్లు గుర్తుచేశారు. అధికారులు, సిబ్బంది సెలవులను రద్దుచేయాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో మున్సిపల్, మెట్రో వాటర్ బోర్డు, ట్రాఫిక్ విభాగాలు సమన్వయంతో పని చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, లో లెవెల్ బ్రిడ్జీల దగ్గర పోలీస్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. అంటువ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని, తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చిన్నపాటి వర్షాలకే ముంపునకు గురవుతున్న ప్రాంతాల ప్రజలకు వేరేచోట్ల ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని సూచించారు.

## నిందితుడికి ఉరిశిక్ష

**బాలికపై హత్యాచారం కేసులో నల్గొండ కోర్టుసంచలన తీర్పు**

**రూ.లక్ష10వేల జరిమానా బాధిత కుటుంబానికి రూ.10లక్షల పరిహారం**

**2013 ఏప్రిల్ ఘటనపై 12ఏళ్ల తరువాత న్యాయం**

నల్గొండ : బాలికపై అ త్యాచారం, హత్య కేసులో నిందితుడికి ఉరిశిక్ష వి ధిస్తూ తీర్పు నల్గొండ కోర్టు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపిన వివరాల ప్రకారం..నల్లగొండ జిల్లా కేంద్రంలోని వన్ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2013 ఏప్రిల్ 28న 11 ఏళ్ల బాలికపై మన్యం చె ల్కలోని హైదర్ ఖాన్‌గూడలో మహమ్మద్ ముక్రం అత్యాచారం చేశాడు. అనంతరం చున్నీతో బాలిక కు ఉరి వేసి చంపి మురుగు కాలవలో పడేశాడు. ఈ కేసులో నిందితుడిపై మృతురాలి తండ్రి ఫిర్యా దు మేరకు నల్లగొండ 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో పో క్సోచట్టం 2012లోని సెక్షన్ 6 కింద కేసు నమో దు చేశారు. పూర్తి దర్యాప్తు చేసి అనంతరం కోర్టు లో ఛార్జిషీట్ దాఖలు చేయగా, గురువారం అడిషనల్ జడ్జి కమ్ ఎస్‌సి, ఎస్‌టి కోర్టు అత్యాచారం పోక్సో కేసులో నిందితునికి దోషిగా నిర్ధారించి, తీర్పులో భాగంగా మర్డర్ కేసులో మరణశిక్ష (డబుల్ డెత్ పెనాల్టీ ) రూ.1,10,000 జరిమానా వి ధించింది. అంతేకాకుండా బాధిత కుటుంబానికి రూ.10 లక్షల పరిహారం ప్రకటించింది. ఈ సం దర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ.. ఇలాంటి పో క్సో కేసులలో ప్రభుత్వమే పరిహారం చెల్లిస్తుందని తెలిపారు.

## కృష్ణా ఎగువన వరద తగ్గుముఖం

**శ్రీశైలంలో 3 గేట్లు, సాగర్‌లో 26 గేట్ల ద్వారా నీటి విడుదల**

**అలుగుపోస్తున్న డిండి ప్రాజెక్టు**

నాగార్జునసాగర్/దోమలపెంట/డిండి: ఎగువ నుంచి కృష్ణానది నుంచి వస్తున్న వరద తగ్గుముఖం పట్టింది. దీంతో శ్రీశైలం ప్రాజెక్టు వద్ద ఎత్తి ఉంచిన 7 గేట్లలో 4 గేట్లను గురువారం మూసివేశారు. 3 గేట్ల ద్వారా సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం శ్రీశైలంలో 881.9 అడుగుల వద్ద 198.3623 టీఎంసీల నీటి నిల్వ ఉంది.సాగర్ ప్రాజెక్టుకు కృష్ణమ్మ పరవళ్లు కొనసాగుతున్నాయి. 26 క్రస్ట్‌గేట్లు 5 అడుగులు ఎత్తి దిగువకు స్పిల్‌వే మీదుగా 2,03,762 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుతం 587.50 అడుగులు ఉంది. నల్లగొండ జిల్లా డిండి మండల కేంద్రం సమీపంలోని డిండి ప్రాజెక్టు పూర్తిస్థాయిలో నిండి గురువారం అలుగుపోస్తోంది. ఎగువన నాగర్‌కర్నూల్ జిల్లాలో కురిసిన వర్షాలకు దుందు వాగు పరవళ్లు తొక్కడంతో డిండి ప్రాజెకుకు వరద వచ్చింది. డిండి ప్రాజెక్టు అలుగు పోస్తుండగా, ఆ సుందర దృశ్యాన్ని దిగువన హైదరాబాద్%-%శ్రీశైలం హైవేపై వెళుతున్న వాహనదారులు చూసి ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ఉగ్రవాదంపై పోరాట చరిత్రలో ఆపరేషన్ సిందూర్‌కు శాశ్వత అధ్యాయం



టెర్రరిస్టుల మౌలిక స్థావరాలను ఎంపిక చేసి, ఖచ్చితంగా నేలమట్టం చేసిన భారత సైనిక దళాల వ్యూహాత్మక, సాంకేతిక సామర్థ్యాన్ని రాష్ట్రపతి ముర్ము ప్రశంసించారు. టెర్రరిజంపై ప్రపంచ పోరాటంలో ఆపరేషన్ సిందూర్ ఒక మైలురాయివంటిదని రాష్ట్రపతి అన్నారు. టెర్రరిజంపై మానవాళి పోరులో ఆపరేషన్ సిందూర్ చరిత్రలో నిలిచిపోతుందని తాను నమ్ముతున్నట్లు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము వివరించారు. సీమాంతర ఉగ్రవాదంపై భారత వైఖరిని ప్రపంచ దేశాలకు వివరించడంలో కీలక పాత్రవహించిన బహుళ పార్టీ ఎంపీలు, ప్రతినిధులను గొప్పగా కొనియాడారు. ఇది సమిష్టి సంకల్పానికి అద్దం పట్టిందన్నారు. భారత వైఖరిని ప్రపంచం గమనించిదని రాష్ట్రపతి గుర్తు చేశారు. దేశ పౌరుల రక్షణ కోసం.. అవినీతికి తావులేని సుపరిపాలన ప్రాముఖ్యతను గురించి కూడా మాట్లాడారు. మహాత్మాగాంధీని గుర్తు చేసుకుంటూ, అవినీతి, కపటత్వానికి ప్రజాస్వామ్యంలో తావు ఉండరాదన్న మహాత్ముడి బోధనలను ఉదహరిస్తూ, గాంధీ ఆదర్శాలను గ్రహించి దేశం నుంచి అవినీతిని నిర్మించేందుకు శపథంచేయాలని దేశ పౌరులను రాష్ట్రపతి కోరారు. గత జాతీయ చేనేత దినోత్సవం వేడుకలను రాష్ట్రపతి ప్రస్తావిస్తూ, 1920వ దశకంలో స్వదేశీ ఉద్యమానని గుర్తు చేసిందని రాష్ట్రపతి పేర్కొన్నారు.

# లంబాడి హక్కుల పోరాట సమితి గిరిజన విద్యార్థి సంఘం నూతన మండల కమిటీ ఎన్నిక



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి మరియు గిరిజన విద్యార్థి సంఘం మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది,టీ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జండా ఆవిష్కరించి, లంబాడి హక్కుల పోరాటం సమితి మండల అధ్యక్షులుగా ఇస్లావత్ క్రిష్ణ నాయక్ గారిని, మరియు గిరిజన విద్యార్థి సంఘం మండల అధ్యక్షులు దేవేందర్ నాయక్ మరియు లంబాడి హక్కుల పోరాట సమితి యువజన విభాగం మండల అధ్యక్షులు మాలోత్ పరమేష్ , ఎల్ హెచ్ పి ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మలోత్ నరేష్ నాయక్, ఉపాధ్యక్షులు వడ్త్యా భాస్కర్ నాయక్, ప్రధాన కార్యదర్శి ధీరావత్ స్వామి, కార్యదర్శి రాహుల్ నాయక్,యువజన విభాగం ధీరావత్ అవినాష్ ఉపాధ్యక్షులు,మేఘవత్ శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్,మలోత్ జేతిరామ్ ప్రధాన కార్యదర్శి,గిరిజన విద్యార్థి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ ధీరావత్ జయరాం నాయక్, ధీరావత్ నర్సింహ ప్రధాన కార్యదర్శి, మరియు కార్యవర్గ సమావేశం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ అందజేశారు, ఈ కార్యక్రమంలో యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు గిరావత్ రవి నాయక్, రాష్ట్ర కార్యదర్శి శ్రీహరి నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు లింగ నాయక్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శేఖర్ నాయక్, జి వి ఎస్ జిల్లా నాయకులు అరుణ్ నాయక్, దేవేందర్ నాయక్,పండు నాయక్, రమేష్ నాయక్,రాజు, శ్రీను,రమేష్,కోటి,నను,తదితరులు పాల్గొన్నారు

# 6 గ్యారెంటీల హీట్..బీజేపీ,కాంగ్రెస్ మధ్య మాటలు యుద్ధం

- విద్యావేత్త అని చెప్పుకోవడం కాదు
- పక్కనే ఉన్న గ్రంథాలయం గోస పట్టించుకోండి
- బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గాప్రసాద్
- కల్వకుర్తి పట్టణం అధ్యక్షులు బాబీ దేవ్




కల్వకుర్తి ఆగస్టు 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఈ నెల 6న 6 గ్యారంటీల అమలు పై బిజెపి ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో తల్లోజు ఆచారి ఆరు గ్యారెంటీ హామీలు అమలు కాలేదని ప్రభుత్వాన్ని విమర్శించిన విషయం అందరికీ తెలిసిందే.అయితే ఈ విమర్శలు కల్వకుర్తి పట్టణంలోని స్థానిక నాయకులలో మాటల యుద్ధంతో అగ్ని రాజేస్తుంది.కల్వకుర్తి పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో గురువారం కల్వకుర్తి పట్టణ అధ్యక్షులు గన్నోజు బాబీ దేవ్ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బాబీదేవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసింది ప్రజల సమస్యల పరిష్కారం కోస0 కానీ కాంగ్రెస్ పార్టీ నాయకులకు సెటిల్మెంట్ లకు,కాఫీలు, టీలకు,బిర్యానీలకు,అడ్డగా మారింది. కల్వకుర్తి ఎమ్మెల్యే మీరు వచ్చి 20 నెలలు పూర్తి అయింది. కానీ ఇంతవరకు ఒక గ్రంథాలయాన్ని కట్టలేకపోయారు. ఇది వరకే ఎన్నో పత్రికల్లో వార్తలు వచ్చాయి.శిథిలావస్థకు చేరుకుంటుంది.పక్కనే బెల్టు షాపులు మీ వల్ల కాలేజీ విద్యార్థులు యువత మత్తు పదార్థాలకు బానిసగా మారి పూర్తిగా చెడిపోతున్నారు. పేరుకు మాత్రం విద్యావేత్త ఇప్పటికైనా స్పందించి గ్రంథాలయాన్ని పునరుద్ధరించండి. ఎమ్మెల్యేగా మీరు మాట్లాడండి కానీ ఎవరో మాట్లాడితే మేము సహించాం అంటూ మండిపడ్డారు.

బిజెపి రాష్ట్ర కౌన్సిలర్ మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ. మీరు ఇచ్చిన దొంగ హామీలను ప్రశ్నిస్తే తప్పేంటి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును నాయకుల అడ్డాగా కాకుండా ప్రజల సమస్యలు తీర్చడానికి వాడండి,రాజకీయంగా అడ్డుకోవడం చేతగాక వ్యక్తిగతంగా విమర్శలు చేస్తారా ఇది ఎంత వరకు సమంజసం,మేము మీ మీద వ్యక్తిగత విమర్శలు చేయాలనుకుంటే మీరు కల్వకుర్తిలో తిరగలేరని అన్నారు. బృంగి ఆనంద్ కుమార్, మీరు ఐదు సంవత్సరాలు పరిపాలించి ప్రజలను అవినీతిపరులను చేశావు గ్రామ పంచాయతీకి కేటాయించిన ప్లాట్లను ప్రభుత్వానికి అప్పజెప్పాలి, ఎక్కడైతే ప్రభుత్వానికి సంబంధించిన ప్లాట్లు అమ్మినారో అక్కడే చర్చ పెడదాం బృంగి ఆనంద్ కుమార్ మేము సవాల్ చేస్తున్నాం మీరు ప్రెస్ మీట్ అంబేద్కర్ చౌరస్తాలో పెడతారా,లేక హైదరాబాద్ చౌరస్తా దగ్గరకు పెడతారా,మీ ఇష్టం బహిరంగ చర్చకు నువ్వు సిద్ధమా అంటూ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సూర్య కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేంద్ర గౌడ్, బోడ నరసింహ,పాలకూర రవి గౌడ్,సురేందర్ గౌడ్, నాపశివ, అభి గౌడ్,తగుళ్ల వెంకటేష్ యాదవ్,తొడేటి అరవింద్ రెడ్డి,అఖిల్,మాకం శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

# నేడు స్వాతంత్ర్య దినోత్సవం.. ప్రతి ఇంటి పై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపు

### బీజేపీ రాష్ట్ర నాయకులు జనార్దన్ రెడ్డి



కల్వకుర్తి ఊర్కొండ ఆగస్టు 14 వార్త మిర్రర్ ప్రతినిధి:- దేశంలో నేడు (ఆగస్టు 15) 79వ స్వాతంత్ర్య దినోత్సవం ఘనంగా జరుపుకుంటారు. మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతం ఆలకించుతారు. ఈ క్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం ఊర్కొండ మండల0లో "హర్ ఘర్ తిరంగా"కార్యక్రమాన్ని మండలంలోని పురవీధుల్లో విద్యార్థులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు.భారత్ మాతాకీ జై నినాదాలతో హోరెత్తరు. హనుమాన్ కమాన్ వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరు జాతీయ భావాలు కలిగి ఉండాలని దేశం పై చిన్నప్పటి నుండే విద్యార్థులలో దేశం యొక్క గొప్పతనాన్ని ఔన్నత్యాన్ని ఉపాధ్యాయులు బోధించాలని కోరారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి వారిని ఆదర్శప్రాయంగా తీర్చిదిద్దాలని అన్నారు.హర్ గర్ తిరంగా కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటి పై జాతీయ జెండాను ఎగుర వేయడం గర్వకారణమన్నారు. ఇది దేశ సమగ్రతకు కాపాడుతుంది.ఈ కార్యక్రమం వరుసగా మూడు సంవత్సారులు అవుతుందన్నారు.ఇంటింటా జాతీయ జెండా అనే ఈ కార్యక్రమం మరింత విస్తరించడం ఆనందకర విషయామని తెలిపారు.ఈ నేపథ్యంలో ప్రతి ఇంటి పై ప్రతి కార్యాలయం పై మన మువ్వన్నెల జెండాను ఎగర వేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలమూరు జిల్లా కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల లక్ష్మారెడ్డి, ఊర్కొండ మండల అధ్యక్షుడు రాజేందర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి,మండల జనరల్ సెక్రెటరీ పరుశురాం బ్రహ్మచారి, మండల ఉపాధ్యక్షులు తుప్పల వెంకటేష్,శివ రేపని శ్రీను కొమ్ము శ్రీను నీలకంఠేశ్వర్ రెడ్డి సందీప్ లక్ష్మణ్ గౌడ్, బీజేవైఎం మాజీ మండల అధ్యక్షులు వేణు నాయక్ గోపి ఆంజనేయులు మాదారం బూత్ అధ్యక్షులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఒక్కరితో అభివృద్ధి సాధ్యం కాదు

### ::: జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 14 : జగిత్యాల జిల్లా రాయికల్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లీపూర్ నందు వాటర్ ప్లాంట్ మరియు బాస్కెట్బాల్ కోర్టు ప్రారంభోత్సవ గురువారం రోజున జిల్లా విద్యాధికారి కే. రాము ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏ ఒక్కరితో అభివృద్ధి సాధ్యం కాదని అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. 2024- 25 10వ తరగతి బ్యాచ్ విద్యార్థినీ విద్యార్థులు చందాలు వేసుకొని పాఠశాలలో విద్యార్థుల కొరకు వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసినందుకు వారిని అభినందించారు. అలాగే బాస్కెట్బాల్ కోర్టు ఏర్పాటుకు పూర్తిస్థాయిలో సహకరించిన గొడ్డండ్ల రాజగోపాల్, మ్యాలపు మురళి లను ప్రత్యేకంగా డీఈఓ అభినందించారు. ఈ పాఠశాల అభివృద్ధి కొరకు గతంలో సహకరించిన వారి విధంగానే భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. కలిసికట్టుగా పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందాన్ని డీఈవో అభినందించారు. తదనంతరం దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, దాతలు గొడ్డండ్ల రాజగోపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గత సంవత్సరం 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



### 108 సిబ్బంది సమయస్ఫూర్తితో

# గర్భిణీ మహిళకు సుఖ ప్రసవం

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 14 : చౌటుప్పల్ మండలం మల్కాపూర్ గ్రామం మీనాక్షి కి పురిటి నొప్పులు రావడంతో 108 సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే స్పందించిన 108 సిబ్బంది పురిటి నొప్పులతో బాధపడుతున్న గర్భిణీని మల్కాపురం నుంచి చౌటుప్పల్ సి హెచ్ సి కి తీసుకొస్తున్న సమయంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో కాన్పు చేయాలని గమనించిన ఈఎంటి వినయ్ కుమార్ అంబులెన్స్ లోనే టైమ్ : 3:30 ఎమ్ కి ప్రసవం చేయడం జరిగింది.మీనాక్షి పండంటి ఆడపిల్లకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నప్పటికీ మెరుగైన వైద్యం కోసం సి హెచ్ సి చౌటుప్పల్ కి తీసుకు వెళ్లడం జరిగింది. కాన్పు చేసిన ఈఎంటి వినయ్ కుమార్ ను పైలెట్ లింగస్వామి ను కుటుంబ సభ్యులు ప్రశంసించారు.



## బస్వాపురం మాజీ సర్పంచ్ రాసాల వెంకటేష్ చేసిన సేవలు మరువలేనివి

### నివాళులర్పించిన ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : బసవపురం మాజీ సర్పంచ్ రాసాల వెంకటేష్ చేసిన సేవలు మరువలేనివని దశదిన కర్మ సందర్భంగా వారికి నివాళులర్పించిన ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామానికి అనేక సేవలు అందించి గ్రామ పురోగతికి ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు అందించినబువననగిరి బార్ ఆసోసియేషన్ సభ్యులు రాసాల శ్రీకాంత్, తండ్రి రాసాల వెంకటేష్ మాజీ సర్పంచ్ బస్వాపురం దశదినకర్మకు హాజరై నివాళులర్పించిన వారిలో ఆల్ ఇండియా లాయర్స్ యూని, ఐ లు జిల్లా అధ్యక్షులు, బార్ అసోసియేషన్ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు బబ్బురి హరినాథ్, గోదా వెంకటేశ్వర్లు,ఐ లు జిల్లా కోశాధికారి బొడ్డు కిషన్, ఐ లు జిల్లా నాయకులు యాదసు యాదయ్య, తదితరులు పాల్గొని నివాళులు అర్పించడం జరిగింది.





## పలు వివాహాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన భువనగిరి మాజీ శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాయగిరి సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాల్ లో బి ఎన్ తిమ్మాపూర్ మాజీ ఎంపీటీసీ ఉడుత శారద- ఆంజనేయులు కుమారుని వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు, హనుమపురం ఫంక్షన్ హాల్లో చందుపట్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జమ్ముల ప్రేమలత- బిక్షపతి కుమారుడు బిఆర్ఎస్ యూత్ నాయకులు సహోదరుడు జమ్ముల ప్రసాద్- వైష్ణవి ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు, రాయగిరి లింగ బసవ ఫంక్షన్ హాల్ లో కేసారం గ్రామ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మణ్ కూతురు సౌమ్య శ్రీ -సాయి కిరణ్ గార్ల వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు వివాహాది శుభకార్యంలో పాల్గొన్న భువనగిరి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు, లీల ఓం ప్రకాష్ గౌడ్, సుబ్బురు రమేష్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్, బిఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు



## సాంఘిక సంక్షేమ గురుకులంలో వసతులు మెరుగుపరచాలి: ఏబీవీపీ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 14 : ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో గురు వారం రోజు జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ రాసూరి ప్రవీణ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న సాంఘీక సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల పాఠశాల హాస్టళ్లలో నాణ్యమైన వసతులు, నాణ్యమైన భోజనం కల్పన గురించి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జగిత్యాల శాఖ తమరితో చేయి మనవి ఏమనగా జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో నాణ్యమైన భోజనం అందించని కారణంగా, పరిశుభ్రత పాటించని కారణంగా విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ కావడం జరుగుతుంది. అలాగే వర్ష కాలంలో మెరుగైన వసతి కి నోచుకోని కారణంగా విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నారు. గురుకులాల్లో(లక్ష్మీపూర్,పెద్దా పూర్,ధర్మపురి,జగిత్యాల, మల్యాల...) ఫుడ్ పాయిజన్ లు నిత్యకృత్యంగా మారుతున్నాయి. విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రాణాలను కాపాడేందుకు నివారణ చర్యలు తీసుకోవాలని తమరిని కోరుతున్నాము. జగిత్యాల జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరుగుతున్న అధికారులు నిమ్మకు నిరీక్షణ నిర్వహిస్తున్నారు అని కలెక్టర్ ని కోరారు. ఇకనైనా ఆర్ సి ఓ లు, డీఈవోలు మొద్దు నిద్ర వేడి విద్యార్థుల ఆరోగ్యాన్ని ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని నివారణ చర్యలు తీసుకుని వసతులను మెరుగుపరచాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిఖిల్,మనోజ్ జస్వంత్ కార్తీక్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## మెప్మా ఆర్పీల ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌కు వినతి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 14 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న మెప్మా ఆర్పీలు గురువారం మున్సిపల్ కమిషనర్ మనోహర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెప్మా ఆర్పీలు మాట్లాడుతూ, ఆరు నెలల జీతాలు, బకాయిలు చెల్లించి, పిఆర్సి అమలు చేయాలని, జీవో నం.164 ప్రకారం గౌరవ వేతనాలు ఇవ్వాలని, గత పిఆర్సి ప్రకారం 30 శాతం వేతన పెంపు,బీమా రక్షణ, ఉద్యోగ భద్రత కల్పించాలని, పెండింగ్‌లో ఉన్న ఈసీఈ బకాయిలు తక్షణం చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధ్యక్షురాలు గాజంగి అనిత, కార్యదర్శి వేగ్యారపు రమ్య, కోశాధికారి తీగుళ్ల జయసుధ, సహాయ కార్యదర్శి అనూష, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

## రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : రాష్ట్ర వ్యాప్తంగా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, అవసరమైతేనే బయటికి రావాలని.ఇనుప కరెంట్ స్తంభాలను ముట్టుకోరాదని, చెరువులు కుంటల వద్దకు అనవసరంగా సరదాల కోసం వెళ్లరాదని తెగిపడ్డ విద్యుత్ తీగలను గమనించినట్లయితే అధికారులకు వెంటనే సమాచారాన్ని అందించాలని, స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ తెలిపారు అధికారులు అప్రమత్తంగా ఉండి సమన్వయంతో పనిచేయాలన్నారు.రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురవనున్న నేపథ్యం లో ముందస్తు చర్యలు తీసుకొని ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ప్రత్యేక దృష్టి సారించి ఎక్కడ ఏంజరిగినా జరిగినా, వెంటనే చర్యలు తీసుకొని ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని, విద్యుత్ శాఖ అధికారులు అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని అన్నారు.

# వ్యాధులకు గురైన వారికి వెంటనే వైద్యం అందేలా మందులు అందుబాటులో ఉండాలి

### 3 రోజులు వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ



మిర్యాలగూడ ఆగస్టు 14:-(వార్తమిర్రర్) : ఎడతెరపి వర్షాల నేపథ్యంలో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడితే వెంటనే చికిత్స అందించే విధంగా అవసర మందులను సిద్ధంగా ఉంచుకోవాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు . గురువారం ఆమె నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ దామరచర్ల మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రంలోని రిజిస్టర్లు, మందుల స్టాక్ తదితరాలను ఆమె పరిశీలించారు. అనంతరం పిహెచ్సి డాక్టర్ నాగేశ్వరరావుతో మాట్లాడుతూ నిరంతరం వర్షాలు కురుస్తున్నందున ఒక వేళ ప్రజలు పాము, తేలుకాటు వంటి వాటికి గురై ఆస్పత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించేందుకు ఆంటివీనం, ఇతర మందులు, ఇంజక్షన్లు అందుబాటును అడిగి తెలుసుకున్నారు. దామరచర్ల చుట్టుపక్కల లోతట్టు ప్రాంతమైనందున వర్షాల అనంతరం ప్రజలు సీజనల్ వ్యాధులకు గురయ్యే అవకాశం ఉందని, ఒకవేళ ఎవరైనా వ్యాధులతో పిహెచ్సి కి వస్తే తక్షణమే చికిత్స అందించే విధంగా అవసరమైన అన్ని మందులను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. అలాగే ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అన్ని రకాల వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం పరిధిలోని పాఠశాలలను ప్రతి గురువారం వైద్యాధికారి తప్పనిసరిగా సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ముఖ్యంగా జిఈ, సీజనల్ వ్యాధులకు సంబంధించిన పరీక్షలు చేయాలని ఆదేశించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ వాడపల్లి చెక్ పోస్టును ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెక్ పోస్ట్ మీదుగా బియ్యం, ఇసుక ,యూరియా అక్రమంగా బయటకు వెళ్లకుండా గట్టి నిఘా ఉంచాలని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్టుతో పాటు, అన్ని అంతరాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న చెక్ పోస్టులలో పటిష్ట నిఘా పెట్టాలని అసిస్టెంట్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డిని ఆదేశించారు. వాడపల్లి చెక్ పోస్ట్ ద్వారా ఇసుక అక్రమంగా వెళ్ళడానికి వీలులేదని, అలాగే సన్న బియ్యం అక్రమంగా రవాణా కాకూడదని, ఒకవేళ అనుమతి ఉన్న బియ్యం ఇతర ప్రాంతాలకు చెక్ పోస్టు మీదుగా వెళుతున్నప్పుడు అందుకు సంబంధించిన పూర్తి వివరాలను పరిశీలించాలని, ఎక్కడినుండి తీసుకువెళ్తున్నారో బ్యాచులతో సహా తనిఖీ చేయాలని చెప్పారు. జిల్లా నుండి ఎట్టి పరిస్థితుల్లో యూరియా బయటకు వెళ్లకూడదని ఆదేశించారు. తరచు చెక్ పోస్టును ఆకస్మికంగా చేయాలని తహసీల్దార్ ను ఆదేశించారు. ఇసుక, మట్టి, సన్న బియ్యం రవాణా పట్ల అప్రమత్తంగా ఉంటూ సరిహద్దులు దాటి అవతలికి వెళ్లకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం కలెక్టర్ దామరచర్ల మండలం ఇరికిగూడెం వద్ద కృష్ణా నది ప్రవాహాన్ని పరిశీలించారు. రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురుస్తాయన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఇరికిగూడెం ఘాటు వద్ద చేపలు పట్టేందుకు మత్స్యకారులు లోపలికి వెళ్ళవద్దని చెప్పారు. ఘాట్ లోపలికి ఎవరు దిగకుండా సిబ్బందిని ఏర్పాటు చేయాలని తహసిల్దార్ ను ఆదేశించారు. రానున్న రెండు మూడు రోజులు ఎవరు నీటిలోకి దిగకుండా అప్రమత్తం చేయాలన్నారు. కలెక్టర్ వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, సహాయ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ భాస్కర్ రెడ్డి, తహసిల్దార్ జవహర్ లాల్, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగేశ్వరరావు ఉన్నారు.

# నిజాంనగర్‌కు రోడ్డు వేసేది ఎన్నాడో?

### బిటి రోడ్డు నిధులు మంజూరు అయిన నిర్మాణంలో జాప్యం
### కొద్దిపాటి వర్షాలకు రోడ్డుపై బురద.. బిటి రోడ్డు నిర్మాణంలో అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది

డిండి(గుండ్లపల్లి) ఆగష్టు 14 వార్త మిర్రర్ : నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని డిండి మండలం నిజాంనగర్ గ్రామానికి,దేశానికి స్వతంత్రం వచ్చినప్పటి నుంచి నేటి వరకు బిటి రోడ్డు లేక మట్టి రోడ్డుతో ప్రజల తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కురిసిన ఆకాల వర్షాలకు మట్టి రోడ్డు కాస్త గుంతల మయంగా మారి, నీటి గుంతలతో బురద మయంగా మారి గ్రామానికి వెళ్లకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో దాసరి నెమలిపూర్ నుంచి వయా ఆకుతోటపల్లి, నిజాంనగర్ మీదుగా చెరుకుపల్లి పి.డబ్ల్యు.డి రోడ్డు వరకు 10.50 కిలోమీటర్లకు ఒక కోటి నలభై లక్షల నిధులు మంజూరు అయ్యాయి. టెండర్ ప్రక్రియ పూర్తి అయినప్పటికీ బిటి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడంతో గ్రామానికి వెళ్లాలంటే ప్రజలు నాన ఆవస్థలు పడాల్సిన పరిస్థితి ఎదురయింది.నిధులు మంజూరై టెండర్ ప్రక్రియ పూర్తి అయిన పనులు ప్రారంభించకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యం కనిపిస్తుంది. తక్షణమే సంబంధిత అధికారులు నిర్లక్ష్యం వీడి పనులు ప్రారంభించాలని నిజాంనగర్ ప్రజలు కోరుతున్నారు.



### అధికారులు వెంటనే స్పందించి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించాలి



పాలకులు మారిన, ప్రభుత్వాలు మారిన మా గ్రామనికి రోడ్డు వేసే నాయకులు లేరా.?నిజాం నగర్ గ్రామం అంటే ప్రజా ప్రతినిధులకు, అధికారులకు ఎందుకింత చిన్న చూపు.? చినుకు పడితే రోడ్డు మొత్తం బురద మాయంగా మారుతుంది.ద్విచక్ర వాహనదారులు జారీ పడుతూ తరుచు ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు త్వరగా స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నిజాం నగర్ గ్రామం రోడ్డు పూర్తిగా బురద మయంగా మారి గుంతల్లో నీరు నిలిచి ఈ రోడ్డు గుండా నిజాంనగర్ గ్రామానికి వెళ్లాలంటే గ్రామస్తులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే అధికారులు స్పందించి దాసరినెమలి పూర్ నుంచి వయా ఆకుతోటపల్లి, నిజాంనగర్ మీదిగా చెరుకుపల్లి పి.డబ్యూ.డి రోడ్డు వరకు బిటి రోడ్డు పనులు ప్రారంభించి ఆ గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలని వింజమూరి శేఖర్ అధికారులను కోరారు. లేని పక్షంలో ప్రజా ఉద్యమానికి సిద్ధం అని హెచ్చరించడం జరిగింది.

**- వింజమూరి శేఖర్(నిజాం నగర్ వాసి)**



### విస్డం ఉన్నత పాఠశాలలో ఉల్లాసభరితంగా
## ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 24 : జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని విస్డం ఉన్నత పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఉల్లాసభరితంగా నిర్వహించారు. దీనిలో విద్యార్థిని విద్యార్థుల చిన్ని గోపిక, కృష్ణ వేషధారణలు అందరికీ చూడముచ్చట గొలిపాయి. ఈ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. దీనిలో గోపిక కృష్ణులు ఆటపాటలతో ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల కరస్పాండెంట్ డా. ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ కృష్ణం వందే జగద్గురుం-మహా విష్ణువు బ్రహ్మాండాన్ని ఉద్ధరించడానికి శ్రీకృష్ణుడిగా అవతరించారని, జీవిత సత్యాలను, కర్మ సిద్ధాంతాన్ని, భక్తి మార్గాన్ని తన భగవద్గీత ద్వారా సమాజానికి అందించిన మహా పురుషుడు శ్రీకృష్ణుడు అని అన్నారు. అటువంటి శ్రీకృష్ణుడు అందించిన గీత సారాన్ని ప్రతి ఒక్కరూ వారి మనసులో నిలుపుకొని వాటి నియమాలను పాటిస్తూ మానవ జీవితాన్ని పునీతం చేసుకోవాలన్నారు. ఈ వేడుకల్లో డైరెక్టర్ ఎద్దండి నివేద రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.




## భారీ వర్షానికి ఎలాంటి ప్రమాదం జరగకుండా ముందు జాగ్రత్తలు చేపట్టిన కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్

మిర్యాలగూడ ఆగస్టు 14:-( వార్త మిర్రర్) : గత రెండు రోజులుగా మిర్యాలగూడలో కురిసిన అకాల భారి వర్షాల కారణంగా ముంచెత్తిన కాలువలు వరదలు ప్రజలకు ప్రమాదంగా మారకుండ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ ఆదేశాలతో రంగంలోకి దిగిన కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ నియోజకవర్గ వ్యాప్తంగా పట్టణంలో, అన్ని మండలాలలో డ్రైనేజ్ కాలువలను, కాలువల వరదనీటిని మళ్ళించి జేసీబీలతో శుభ్రం చేయించారు. అలాగే ప్రమాదకరంగా ఉన్న గుంతలను పూడ్చారు దీంతో ప్రజలు వారిని అభినందించారు. గతంలో వర్షాలు వచ్చినప్పుడు వరద నీటితో చాలా ఇబ్బందులు పడేవారు, అత్యవసర సమయంలో కాంగ్రెస్ నాయకులు ప్రజల పక్షాన నిలబడ్డారని హర్షం వ్యక్తం చేసారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణు గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు చిలుకూరు బాలు, దేశిడి శేఖర్ రెడ్డి, గంధం రామకృష్ణ, ఎండి. మొయిజ్, షేక్ అబ్దుల్లా, తక్కెలపాడులో గుండు నరేందర్, దామరచర్లలో గాలం శ్రీనివాస్, కిరణ్, నర్సింహారెడ్డిలు సహాయక కార్యక్రమాల్లో పాల్గొన్నారు.




## కాలువలను తలపిస్తున్న రైల్వే ట్రాక్ అండర్ గ్రౌండ్ రోడ్లు ఇబ్బంది పడుతున్న ప్రజలు

మిర్యాలగూడ, ఆగస్టు 14 -( వార్త మిర్రర్) : మిర్యాలగూడ మండలం ఐలాపురం, కుంట కింది తండా, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్, వెళ్లే దారిలో రైల్వే ట్రాక్ కింద నీరు మొత్తం చేరి కాల్వలను తలపించే విధంగా ఉందని దాని ద్వారా ఆ మార్గం గుండా పోయే ప్రజానీకం కార్మికులు, రైతాంగం, తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా వారి వాహనాలలో మొత్తం నీరు చేరి ఆర్థికపరమైన నష్టాన్ని కూడా భరించాల్సిన పరిస్థితి ఉన్నదని, కావున తక్షణమే మండల అధికారులు అక్కడ పర్యటించి ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్ డిమాండ్ చేశారు ఈరోజు సిపిఎం ఆధ్వర్యంలో అక్కడ పరిస్థితులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఐలాపురం కుంట కింది తండాలో ఉన్నటువంటి రైతాంగం తెల్లారి జామున ఆకుకూరలు అమ్ముకోవడానికి మార్కెట్ వస్తుంటారని వారు ఈ ప్రాంతం నుంచి పోవాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని వారు తెలిపారు. అదేవిధంగా పాఠశాలకు వెళ్లే విద్యార్థులు ఆటోల ద్వారా బస్సు ద్వారా పోయేటోళ్లు కూడా ఇబ్బందులు పడుతున్నారని వారు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని అధికారులు తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు పిల్లుట్ల సైదులు,పోలేపల్లి గోవిందరెడ్డి, నాగేశ్వరరావు, ఆశీర్వాదం, శ్రీను నాయక్ బాలాజీ రఘు తదితరులు పాల్గొన్నారు .




## సీపీఎస్ రద్దు కోసం మహా ధర్నా

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 14 : సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పీఆర్టీయు టీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న హైదరాబాద్ లో తలపెట్టిన మహా ధర్నా గోడ పోస్టర్ ను రాయికల్ లో గురువారం ఆవిష్కరించారు. సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని నినాదాలు చేశారు. ఉపాధ్యాయ, ఉద్యోగుల శ్రేయస్సు కోసం పాత పెన్షన్ పునరుద్దరించాలని సంఘ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం, లక్కడి రాజారెడ్డి, జిల్లా కార్యదర్శి దొంతి సతీష్, మండల శాఖ అధ్యక్షులు అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శి రాపర్తి నర్సయ్య పాల్గొన్నారు.



## సీనియర్ జర్నలిస్ట్ కుమార్తె వివాహవేడుక పాల్గొన్న రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్ట్ పులి అమృత్ గౌడ్ కుమార్తె వివాహ వేడుక మియాపూర్ డివిజన్ పరిధిలోని విశ్వనాథ్ గార్డెన్ జరిపారు. శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఈ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి సీనియర్ సి. పి.ఎం నాయకులు చల్లా శోభన్, సీనియర్ జర్నలిస్ట్ బండి రామకృష్ణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పి ఎంపీ సంఘం అధ్యక్షులు కన్నా శ్రీనివాస్ గౌడ్, నాగేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





# జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు టీ షర్టు, షూస్, పంపిణీ

### చదువు కుంటే అన్ని సాధించవచ్చు..

### మున్సిపల్ కమిషనర్.గుత్తా వెంకటరామిరెడ్డి

లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల సేవ ఆధ్వర్యంలో గురువారం రోజున స్థానిక కస్తూర్బా స్కూల్లో చిక్క శ్రీను సహకారంతో జాతీయ క్రీడలకు ఎంపికైన విద్యార్థినిలకు టీ షర్టు, షూస్, బహు కరించడం జరిగింది. ఈ సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ చదువుకుంటే మన భవిష్యత్తు మారుతుందని అన్నారు. విద్యార్థినిలు సాధించ లేనిది ఏమీ ఉండదని, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాల నందు ఎంతో ప్రావీణ్యమున్న ఉపాధ్యాయులు ఉంటారని. వారు చెప్పిన విధంగా అభ్యసించి మంచి ఉద్యోగాలను సాధించి. తల్లిదండ్రుల పేర్లను, స్కూల్ పేరును నిలబెట్టాలని కోరారు. అనంతరం వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా విద్యార్థినులకు టీ షర్ట్ లు, బహుకరించడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ చౌటుప్పల్ సేవ అధ్యక్షులు తిరందాజ్ జగన్నాథ్, కార్యదర్శి అతహర్ పాషా, కోశాధికారి సిలివేరు మంగయ్య, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాచేపల్లి ప్రకాష్ గుప్తా, జిల్లా కమిటీ సభ్యులు గోశిక కరుణాకర్, ఉప్పు ఆంజనేయులు, చింతల ప్రభాకర్ రెడ్డి, సంపూర్ణ చారి, కస్తూర్బా స్కూల్ ప్రిన్సిపల్, ఉపాధ్యాయురాలు పాల్గొనడం జరిగింది.

# సామ్రాజ్యవాద అమెరికాకు మోడీ తలవంచోద్దు..

### మాజీ ఎమ్మెల్సీ..చెరుపల్లి సీతారాములు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 14 : భారత్ పై అమెరికా సుంకాలతో తీవ్ర నష్టం వస్తుందని సామ్రాజ్యవాద అమెరికాకు భారత్ లొంగొద్దని సిపిఎం పార్టీ చౌటుప్పల మండల మరియు మున్సిపల్ కమిటీల ఆధ్వర్యంలో గురువారం రోజున జరిగిన సంయుక్త సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ చెరిపెల్లి సీతారాములు విచ్చేసి మాట్లాడం జరిగింది. సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోషిక కరుణాకర్ అధ్యక్షతన సామ్రాజ్యవాదం పై సెమినార్ సమావేశంలో అమెరికా భారత్ పై వేస్తున్న సుఖాలకు వ్యతిరేకంగా పోరాడాలని చెరుపల్లి సీతారాములు పిలుపునిచ్చారు. అమెరికా 50% సుంకాలను మోపిందని ఇప్పటికే ఎగమతులు పడిపోయాయని అన్నారు. సుంకాల భారంతో విదేశాల్లో భారతీయ వస్తువులను ఎక్కువ ధరకు అమ్మాల్సి వస్తుందని అన్నారు. దీంతో కొనుగోలు లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని వివరించారు. అమెరికా సుంకాలతో ఐటీ పరిశ్రమ పడిపోయిందని అన్నారు. కు ఎగుమతి చేసే వస్తువుల పై 50% సుంకాలు విధిస్తుందని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. కానీ అమెరికా నుంచి భారత్ కు దిగుమతి అయ్యే వస్తువులపై జీరో సుంకాలు ఉండాలంటూ మోడీ ప్రభుత్వం పై ట్రంపు ఒత్తిడి తెస్తుందని విమర్శించారు. అమెరికా ఆంక్షలు విధిస్తుంటే మోడీ ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. ఇది దేశానికి అవమానకరమని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదానికి లొంగిపోవడం సమంజసం కాదని అన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం వ్యతిరేకంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం సిపిఎం పార్టీ మాజీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది.ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం, బూరుగు కృష్ణారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, రాగిరి కిష్టయ్య, చీర్క సంజీవరెడ్డి, అంతటి అశోక్, తడక మోహన్, ఆదిమూలం నందీశ్వర్, కొండే శ్రీశైలం,శ్రీను, బాత రాజు దశరథ, పొట్ట శ్రీను, భావనలపల్లి స్వామి, సప్పిడి శ్రీనివాసరెడ్డి, తూర్పునూరు మల్లేశం, ఎండి రేష్మ, సుదర్శన్, సంజీవ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకులు బాలు, కె అసుర

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ మలిదశ ఉద్యమ గాయకులు బాలు, కె అసుర ఈ సందర్భంగా డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో వేదికలపై లక్షలాది పాటలు పాడి జనాలను చైతన్యం పరిచి తెలంగాణ రాష్ట్రం సాధించుకోవడం ఎంతో గర్వకారణం అని అన్నారు, నేడు రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు హామీలు ఇచ్చి నెరవేర్చకుండా అవమాన పరుస్తుందని అన్నారు, వీటిపై మీరు ప్రభుత్వంపై మీరు పాల్గొనే వేదికల పైన తెలంగాణ ఉద్యమకారుల విషయాలను ప్రభుత్వానికి తెలిసేలా చేయాలని డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ నీ కోరారు, డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తానన్న 250 గజాల భూమి, ఇతర హామీలను నెరవేర్చే వరకు మా పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు



# కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా హమ్ బదలేంగే కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఆగస్టు 14.... కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా హమ్ బదలేంగే కార్యక్రమాన్ని ఎన్ఎస్ యూఐ ఈ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీలోని ఆర్ట్స్ కళాశాల వద్ద నిర్వహించారు. ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటస్వామి మాట్లాడుతూ హమ్ బదలేంగే కార్యక్రమాన్ని దేశంలో ఉన్న 200 లకు పైగా యూనివర్సిటీలలో తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రధానంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా ప్రతి సమస్యను విద్యార్థులు దృష్టికి తీసుకెళ్ళ విధంగా పోరాడుతున్నామని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్ గాంధీ ఓట్ చోరి అంశం గురించి గానీ రాజ్యాంగాన్ని కాపాడాలని ఏదైతే పోరాటం చేస్తున్నాడో ఆ పోరాటానికి విద్యార్థులు అందరూ మద్దతుగా నిలిచి ఆయన వెంట నడుస్తామని తెలిపారు. ఓటు చోరీ అంశంపై గురించి ప్రతి ఒక్క విద్యార్థికి చేరే విధంగా చేస్తామని పేర్కొన్నారు.



# అనారోగ్యంతో ఉన్న గూడూరు విజయమ్మను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి



### నానమ్మ త్వరగా

### కోలుకోవాలి : బీజేవైఎం నేత మంజునాథ్ రెడ్డి

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : సంస్థాన్ నారాయణపూర్ బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంజునాథ్ రెడ్డి నానమ్మ అనారోగ్యంతో ఉన్న విషయం తెలుసుకొని నారాయణపూర్ లో వారి నివాసానికి వెళ్లి పరామర్శిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుల ఏనుగుల రాకేష్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అమ్మమ్మ, నానమ్మలను వారి జ్ఞాపకాలు ఎంతో మధురం అని అన్నారు, అనారోగ్యానికి గురైనప్పుడు మనమే ముందుండి వారిని కోలుకునేలా చేసే బాధ్యత మనదే అని తెలిపారు, సమయం సందర్భంతో మెడిసిన్లు వాడుతూ వారి వారిని కోలుకునేలా చేయాలని తెలిపారు,ఈ కార్యక్రమంలో గూడూరు ఇంద్రసేనారెడ్డి,బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ బిక్షం, బిజెపి జిల్లా నాయకులు దుర్గయ్య, పాత్రికేయులు సికిలమెట్ల ప్రభాకర్, బొడ్డుపల్లి రాజు, బురుగు కిరణ్, బొంగు మధు, శ్రవణ్, ఓరుగంటి లింగస్వామి, పాలకూర లింగస్వామి, నీళ్ల సురేష్ తదితరులు బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు విజయమ్మని పరామర్శించిన వారిలో ఉన్నారు

## నేటి ఈ స్వాతంత్ర సంబరం ఎందరో త్యాగధనుల ఫలితం జాతీయ జెండా ఆవిష్కరణలు ఘనంగా నిర్వహించాలి

### ::: సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్




యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భారతదేశపు స్వాతంత్ర్య దినోత్సవంగా 79 వ స్వాతంత్రం ఆగస్టు 15న జరుపుకుంటున్నాము. 1947 ఆగస్టు 15న భారతదేశం వందల ఏళ్ళ బానిసత్వానికి విముక్తి కలిగిన రోజుగా దానికి గుర్తుగా, స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆగస్టు పదిహేనుని భారత స్వాతంత్ర్య దినోత్సవంగా, జాతీయ శెలవు దినంగా ప్రకటించి అమలు చేస్తోంది. దీన్ని మనం సగర్వంగా ఘనంగా జరుపుకోవాలని తెలిపారు బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



### ఓరుగంటి నాగరాజు నూతన గృహప్రవేశం లో

## పాల్గొన్న డాక్టర్ ర్యాంకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్పూర్ గ్రామానికి చెందిన ఓరుగంటి నాగరాజు నూతన గృహప్రవేశానికి హాజరైన బిఆర్ఎస్ జిల్లా నాయకులు, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఆర్థికంగా బలపడి స్వగృహాలను నిర్మించుకోవడం ఎంతో అవసరమని అన్నారు, నూతన గృహప్రవేశం చేసిన ఓరుగంటి నాగరాజుకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఓరిగంటి నాగరాజు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు



### శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఆర్చి ప్రారంభించిన..

## మాజీ కౌన్సిలర్ గోపగోడు లక్ష్మణ్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 14 : చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో కీర్తిశేషులు గోపగోని సుజాత జ్ఞాపకార్థంగా నిర్మిస్తున్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయం ఆర్చి పనుల్లో భాగంగా ఈరోజు ఆర్చ్ స్లాబ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆర్చ్ ధాత గోపగోని లక్ష్మణ్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది.అనంతరం దేవాలయ అధ్యక్షులు సందగళ్ళ సతీష్ గౌడ్ తూర్పునూరి రవి గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు,భక్తుల సహకారంతో దేవాలయాన్ని అన్ని రకలుగా అభివృద్ధి చేస్తున్నాం అని ఇంకా ఎవరైనా ఆసక్తిగల భక్తులు ఉంటే దేవాలయాభివృద్ధిలో భాగం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,గుజ్జుల సురేందర్ రెడ్డి,అనమోని గోవిందరాజు,దండా అరుణ్ కుమార్, బత్తుల విప్లవ గౌడ్,పోలోజు శ్రీధర్ బాబు, కాసుల వెంకటేశం గౌడ్, జిట్టగొని గణేష్,తదితరులు పాల్గొన్నారు

### భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ గా చల్లా ప్రభాకర్



కాప్రా,వార్త మిర్రర్,ఆగస్టు14:భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ గా చల్లా ప్రభాకర్ ను నియమించారు. గురువారం హబ్సిగూడ సుప్రభాత్ హోటల్ లో జరిగిన మల్కాజ్గిరి పార్లమెంట్ స్థాయి గణేష్ ఉత్సవ సమితి సమావేశంలో పార్లమెంట్ ఇన్చార్జి నాయని బుచ్చిరెడ్డి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చల్లా ప్రభాకర్ మాట్లాడుతూ మన సంస్కృతి,సాంప్రదాయాలను భావితరాలకు అందజేసే విధంగా పనిచేసి హిందుత్వ సిద్ధాంతాలకు కట్టుబడి ఉంటానని తెలియజేశారు. తనపై నమ్మకంతో బాధ్యతను అప్పజెప్పిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.తనకు బాధ్యత రావడానికి సహకరించిన భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్,కార్యదర్శి రమేష్ బాబు,ఓ.బి. సి మోర్చా అధ్యక్షులు ఆనంద్ గౌడ్,కేంద్ర కమిటీ సభ్యులు రేవల్లి రాజులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రమేష్,ఉడుత నవీన్,ఫణిందర్,గౌనె శ్రీకాంత్,రవీందర్ గౌడ్, రూత్విక్ తదితరులు పాల్గొన్నారు.

### అప్పుడే మొదలైన పంద్రాగస్టు వేడుకలు ముువ్వన్నెల జెండాతో ఆకట్టుకున్న చిన్నారి ప్రతిష్ట

సికింద్రాబాద్, వార్త మిర్రర్ 14 .. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా చిన్నారులు అప్పుడే సందడి చేస్తున్నారు. మువ్వన్నెల జెండాను పట్టుకొని కాలనీ, బస్తీల్లో తిరుగుతూ తమ దేశభక్తిని చాటుకుంటున్నారు. అందులో భాగంగా బోడుప్పల్ శ్రీనివాస కాలనీకి చెందిన మహేష్ సుప్రియ కూతురు ప్రతిష్ట మువ్వన్నెల జెండాను పట్టుకొని కాలనీలో తిరుగుతూపలువురిని ఆకట్టుకున్నారు.

